epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 249 | గురువారం | 27.03.2025



# తప్పు చేస్తే శిక్ష తప్పదు

- బెట్టింగ్ యాప్స్‌పై సిట్ ఏర్పాటు
- వ్యసనాలకు తెలంగాణలో తావులేదు
- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మన చౌరాస్తా : బెట్టింగ్ వ్యవహారాలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ యాప్స్‌పై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించామన్నారు. దీనిపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను వేయాలని నిర్ణయించినట్టు అసెంబ్లీలో వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదన్నారు. అభివృద్ధి కోసం కలిసి వస్తే అన్ని పార్టీల సలహాలు, సూచనలు తప్పకుండా పాటిస్తామన్నారు.

ఎవరైనా ప్రత్యక్షంగా, పరోక్షంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రోత్సహించినా, నిర్వహణలో భాగస్వాములైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని సీఎం స్పష్టం చేశారు. కేవలం ప్రచారం కల్పించేవారిని విచారించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదన్న సీఎం, పక్క రాష్ట్రాలు, పక్క దేశాల్లో కూడా విచారణ చేయాల్సి ఉంటుందన్నారు. అందుకే అవసరమైన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు. అవసరమైతే చట్ట సవరణ చేసి శిక్షను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వ్యసనాలకు తెలంగాణలో తావులేదు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని కొందరు మాట్లాడుతున్నారు. ఏ చిన్న సంఘటన జరిగినా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. నడిబజారులో న్యాయవాద దంపతులను నరికి చంపితే ఆనాటి ప్రభుత్వం స్పందించలేదని గుర్తు చేశారు. ఆనాటి వెటర్నరీ డాక్టర్ అత్యాచార ఘటన విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు. మహిళలపై జరిగిన అత్యాచారాల్లో 2020 లో దేశంలోనే రాష్ట్రం నాలుగో స్థానంలో ఉందన్నారు. బాధితులపై సానుభూతితో ఉండి, నేరగాళ్లపై కఠినంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. కానీ ఇలాంటి ఆరోపణలు చేసి ప్రభుత్వంపై దురుద్దేశాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా శాంతిభద్రతలు క్షీణించాయని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రాన్ని దివాళా తీయించి తెలంగాణ ప్రతిష్టను మసకబార్చేలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కుట్రలను తెలంగాణ సమాజం సహించదన్న సీఎం, అధికారం లేకపోతే క్షణం కూడా ఉండలేమన్న తరహాలో వారు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇది తెలంగాణ సమాజానికి ఏ రకంగా మేలు చేస్తుందని సీఎం ప్రశ్నించారు. 15 నెలలుగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగిస్తున్నామని స్పష్టం చేశారు.

ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోండి.. సూచనలు ఇవ్వండి. మీరు హడావిడి చేసినంత మాత్రాన ఎన్నికలు రావని, మళ్లీ రాష్ట్రంలో ఎన్నికలు వచ్చేది 2028లోనే అని సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్‌లో అంతర్గత పోటీ రాష్ట్ర ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతోందన్నారు. 'మేం మంచిని మంచి అంటాం.. చెడును చెడు అంటాం..' మాకు చెడు ఆలోచనలు లేవని వెల్లడించారు. 'మమ్మల్ని బదనాం చేస్తే మీరు మంచి వారు కాలేరు.. మేం వివక్ష చూపం.. వివక్ష మా విధానం కాదని' ముఖ్యమంత్రి అన్నారు.

### ఉప ఎన్నికలు రావు..

అడ్డగోలుగా మేం బడ్జెట్ ను ప్రవేశపెట్టలేదన్న ముఖ్యమంత్రి, చేసేదే చెప్తాం.. చెప్పిందే చేస్తాం అనే విధానంతో బడ్జెట్ ప్రవేశపెట్టామన్నారు. 95 శాతం మేం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నిజం కాబోతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం భూసేకరణ చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, 25 ఏండ్ల క్రితం బిల్లీ రావుకు గచ్చిబౌలిలో భూమిని కేటాయించారన్నారు. ఆ భూమితో సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదని, ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదన్నారు సీఎం రేవంత్. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని ముందుకు వస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు తీసుకొచ్చేందుకు అక్కడ విస్తరణ చేయాలనుకుంటున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించాలా వద్దా? అని హరీష్ రావును సూటిగా అడిగారు సీఎం. ప్రతీది అడ్డుకోవాలనే కుట్ర ఏ రకంగా మంచిదన్నారు. మేం తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని, మొత్తం తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. కుట్రలు, కుతంత్రాలకు, అసెంబ్లీలో మైకును వాడుకుంటామంటే ఒప్పుకోమని సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు.




## ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలి

3

- భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి




## అండర్‌పాస్ బ్రిడ్జి కోసం పోరాటం ఉధృతం

2

- సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి



## విధుల పట్ల నిర్లక్ష్యం వద్దు

2

- జనగామ డీఎంహెచ్‌వో మల్లికార్జున్‌రావు

# ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలి

- **జీరో అవర్‌లో మాట్లాడిన ఎంపీ చామల**




**హైదరాబాద్, మన చౌరాస్తా :** దేశవ్యాప్తంగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఏజెంట్ల సమస్యలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్కుమార్‌రెడ్డి లక్సభలో గళమెత్తారు. భారతదేశ బీమా రంగానికి వెన్నెముకగా నిలిచే ఏజెంట్లు, ఎల్ఐసీ, రెగ్యులేటరీ అధికారులు ఇటీవలి చేసిన పాలసీ మార్పుల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. ఏజెంట్లకు కమీషన్‌ను 35 శాతం నుంచి 28 శాతానికి తగ్గించాలనే నిర్ణయం సరికాదన్నారు. అది వారి ఆదాయాలను గణనీయంగా ప్రభావితం చేస్తుందన్నారు. ఇప్పటికే హెచ్చుతగ్గుల ఆదాయాలతో పోరాడుతున్న వారికి ఈ కొత్త నిబంధన మరింత భారాన్ని పెంచిందన్నారు. బీమా వంటి ముఖ్యమైన సేవలపై అధిక పన్ను విధించడం సరికాదన్నారు. కమీషన్ కోతలను పునఃపరిశీలించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖను కోరుతున్నట్లు పేర్కొన్నారు.

# నేటి ధర్నాను జయప్రదం చేయండి

- **సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్**



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని ప్రజా సమస్యలు, పెన్షన్ రేషన్ కార్డు సమస్యను పరిష్కరించాలని జనగామ ఆర్డీవో కార్యాలయం ముందు గురువారం నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ కోరారు. సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి పట్టణ కమిటీ సభ్యుడు కళ్యాణం లింగం అధ్యక్ష వహించగా ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒక రేషన్ కార్డు, కొత్త పెన్షన్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తానని చెప్పి సంవత్సరం అయి దాని ఊసేలేదన్నారు. జనగామ పట్టణంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. రేషన్ కార్డు లేని వారు, పెన్షన్స్ రానివారు ఆర్డీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య, బూడిద ప్రశాంత్, మంగ వీరయ్య, నాయకులు గుండె మల్లేష్, మేడ ఆనందం, మల్లేష్, రాజ్, పూజారి ఎల్లయ్య, జయ, పాము బిక్షపతి, బూడిద సంపత్, రాజు, సుధాకర్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కనకరాజును సన్మానించిన కురుమ సంఘం



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** మండలంలోని చిన్నరాంచర్ల గ్రామానికి చెందిన రచయిత గాయకుడు కేమిడి కనకరాజు (కెకె రాజు) కు తమిళనాడు రాష్ట్రంలోని పాండిచ్చేరిలో జరిగిన యునైటెడ్ నేషల్ ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారు కనకరాజు కళా రంగంలో అందిస్తున్న సేవలను గుర్తించి డాక్టరేట్ అందించారు. డం ఈ సందర్భంగా చిన్నరాంచర్ల గ్రామ కురుమ సంఘం నాయకులు కనకరాజును శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ కనకరాజుకు అతిచిన్న వయస్సులో డాక్టరేట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఎంటె శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బెజాడి సిద్ధులు, బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు, జనగామ జిల్లా ఒగ్గు బీర్ల సంఘం ప్రధాన కార్యదర్శి జంగిడి సిద్ధులు, గొర్ల కాపరుల సంఘం డైరెక్టర్ తుప్పతి చంద్రయ్య, మండల యూత్ ఉపాధ్యక్షుడు బండారి అశోక్, బియ్య అశోక్, మీస శ్రీనివాస్, మల్గా ఐలయ్య, గుండ నరసింహులు, మల్లయ్య, బీరయ్య, నరసయ్య, కనకయ్య పాల్గొన్నారు.



# సీపీఐ ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం

- **చాడ సమక్షంలో సీపీఐలో పలువురి చేరిక**

**చేర్యాల, మన చౌరాస్తా :** ప్రజా సమస్యల పరిష్కారం సిపిఐ ద్వారనే సాధ్యమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభాపక్ష నేత చాడ వెంకటరెడ్డి అన్నారు. సిపిఐ వంద వసంతాల వార్షికోత్సవాల సందర్భంగా షాదీఖాన ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన సభలో చేరారు. పార్టీ నిర్వహిస్తున్న పోరాటాలకు సిద్ధాంతాలకు ఆకర్షితులై చేర్యాల ప్రాంతానికి చెందిన చెందిన అరిగె కావ్య, గూడెపు సంతోష, చుంచు అశోక్, బాబు, మల్లేష్, రాజు, శ్రీకాంత్, ప్రసాద్ 10 మంది సిపిఐలో చేరగా వారికి చాడ వెంకటరెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారి వెంట సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ తదితరులు ఉన్నారు.



# విధుల పట్ల నిర్లక్ష్యం తగదు

- **డీఎంహెచ్‌వో మల్లికార్జున్‌రావు**

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావు పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయన ఆరా తీశారు. రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. అనంతరం క్షేత్రస్థాయి వైద్య సిబ్బందితో వైద్యశాల ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఎన్‌సీడీ, టీబీ టీకాల కార్యక్రమాలపై ఆహ్వానం కల్పించారు. పక్కాగా అమలు చేయాలన్నారు. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు అందుతున్న తీరుపై జిల్లా వైద్యాధికారి ఆరా తీశారు. మండల వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి, జిల్లా అధికారి ప్రభాకర్, వైద్యురాలు ఉష పాల్గొన్నారు.

# బైక్‌పై నుంచి జారిపడి బాలుడు మృతి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** ద్విచక్ర వాహనం నడుపుతూ ఓ బాలుడు మృతి చెందిన ఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలం కొండాపురం లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన రమేష్ కుమారుడు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో అతివేగంతో టైర్లు జారడంతో బాలుడు కిందకు పడ్డాడు. తీవ్ర గాయాలైన ఆయనను స్థానికులు, కుటుంబ సభ్యులు పాలకుర్తి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చి అనంతరం మెరుగైన వైద్యం కోసం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మార్గం మధ్యలోనే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

Local News




# అండర్ పాస్ బ్రిడ్జి కోసం పోరాటం

## సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మాణం జరుగుతున్న బైపాస్ రోడ్‌లో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం ఆధ్వర్యంలో 62 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం సరికాదని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. బుధవారం సీపీపిఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి అధ్యక్ష వహించగా కనకారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి పేరుతో రోడ్డు మూసివేసి సుమారు 10 వేల మందికి ఉపయోగపడే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం సరికాదన్నారు. ఇప్పటికే అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకపోవడంతో పాటు అన్ని రాజకీయ పార్టీల సహకారం కూడా కోరడం జరిగిందన్నారు. భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి కూడా వినతిపత్రం ఇచ్చి బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగే విధంగా కృషి చేయాలని కోరినట్టు తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం నుంచి స్పందన లేకపోవడం దారుణం అన్నారు. అండర్ పాస్ బ్రిడ్జి కోసం దశల వారీగా అన్ని వర్గాల ప్రజల సహకారంతో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్రి అహల్య, సింగారపు రమేష్, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్య వెంకట మల్లయ్య, బూడిద ప్రశాంత్, పల్లెర్ల లలిత, మంగ బీరయ్య, నాయకులు ధర్మభిక్షం, మల్లేష్, ఆనందం, జయ ఎల్లయ్య, భిక్షపతి, సంపత్, హరీష్, సుధాకర్, రాజు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



## పాస్టర్‌ను హత్య చేసిన నిందితులను

# కఠినంగా శిక్షించాలి

**నల్లగొండ, మన చౌరాస్తా :** ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి జిల్లా కొవ్వూరు సమీపంలో రెవరెండ్ డాక్టర్ ప్రవీణ్ పగడాల పాస్టర్ ను అతి దారుణంగా హత్య చేయడాన్ని ఖండిస్తూ హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించి వారి కుటుంబన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని నల్లగొండ యునైటెడ్ క్రిస్టియన్స్ అసోసియేషన్ నాయకులు టిఎస్ క్రిస్టఫర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ క్లాక్ టవర్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ హత్య జరిగిన ప్రాంతంలో ఉన్న సిసి ఫుటేజ్ లను భద్రపరిచి వారిలో ఉన్న నిందితులను ఎంతటి వారైనా శిక్షించాలన్నారు. ప్రవీణ్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఇలాంటి పాషావిక చర్యలు, అనాగరిక చర్యలు కొనసాగకుండా తగిన బుద్ధి చెప్పాలని రెండు రాష్ట్రాలలో ఇలాంటి హత్యలు ఇంతవరకు జరగలేదని ఇకపై ఇలాంటి హత్యలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రపంచ క్రైస్తవులంతా ఈ ఘటనను ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు రేకల భద్రాద్రి, ఏఐసిసి స్టేట్ పొలిటికల్ జనరల్ సెక్రెటరీ పసల శౌరయ్య, పాస్టర్లు బి ప్రవీణ్ కుమార్, కట్ట మోజెస్, జాకబ్, బి ప్రదీప్ సామ్యూల్, ఆశీర్వాదం, అభిషేక్ పాల్, ఆర్ కిరణ్ కుమార్, ఐజాక్ రామ్, సాలమన్, సుందర్, కత్తుల సంజీవ, మోహన్ రావు, నతానియల్, శాంసన్, ఆశయ్య, ప్రవీణ్ కుమార్, జేమ్స్, ఆనందం, ఎస్పీ జయప్రకాష్, ఆర్ పి అబ్రహం, జెడి పాల్ పాల్గొన్నారు.



# అంగడి వేలం పాట

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండల కేంద్రం అంగడి వారపు (సంత) వేలం పాట బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి నరసింహా చారి అధ్యక్షతన నిర్వహించిన ఈ వేలంలో పశువుల సంత వేలాన్ని రూ.5,18,000లకు మంచాల వినయ్ దక్కించుకున్నారు. తై బజార్ వేలం పాటను రూ.2,55,000లకు దేవిని నాగేష్ దక్కించుకున్నారు. డక్కా వేలం పాటను రూ.27,000లకు మంచాల వివేక్ దక్కించుకున్నారు. ఈ వేలం పాట హక్కుదారులుగా ఏప్రిల్ ఒకటి నుంచి 2026 మార్చి 31 వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున్, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ వ్యవస్థాపకులు దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ అన్నారు. జనగామ పట్టణంలోని పోలీస్ స్టేషన్, నెహ్రూ పార్క్ దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రలను జనగామ సీఐ దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో జనగామ ఎస్సై చెన్నకేశవ, సిబ్బంది, గ్రీన్ హోప్ సొసైటీ సభ్యులు పానుగంటి ప్రవీణ్, రాజు కుమార్, గన్ను కార్తీక్, తుంగ కౌశిక్, విజయ్, ఎండీ యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోండి

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్రంలో వెనకబడిన తరగతుల కులాలకు (బీసీ, ఎంబీసీ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్) వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపోదించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించింది. ఈ పథకం కింద బీసీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించారని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.రవీందర్ తెలిపారు. జనగామ జిల్లలో అర్హత, ఆసక్తి కల వారు OBMMS ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

# మన చౌరాస్తా

27.03.2025 గురువారం




## ఛావాకు అరుదైన గౌరవం!

ఏకంగా పార్లమెంట్‌లో స్పెషల్ షో..

కనీవినీ ఎరుగని కలెక్షన్లు సాధించింది. ముఖ్యంగా ఒక మంచి సినిమా విజయం కోసం ఎదురు చూస్తోన్న బాలీవుడ్ కు ఛావా ఊపిరిపోసింది. నార్త్ ఇండియన్స్ ఈ సినిమాకు బాగా కనెక్ట్ అయ్యారు. రిపీటెడ్ గా థియేటర్లకు క్యూ కట్టారు. ఇప్పటివరకు ఈ సినిమా ఏకంగా రూ.750 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. ఇక మార్చి 7న ఛావా తెలుగు వెర్షన్ రిలీజ్ కాగా ఇక్కడ కూడా మంచి స్పందన వచ్చింది. ఈ క్రమంలోనే ఇప్పుడీ పీరియాడికల్ మూవీకి అరుదైన గౌరవం దక్కనున్నట్లు తెలుస్తోంది. భారత ప్రభుత్వం ఛావా సినిమాను పార్లమెంట్ లో ప్రత్యేకంగా ప్రదర్శించాలని భావిస్తున్నట్లు సమాచారం. మార్చి 27న పార్లమెంటు బాలయోగి ఆడిటోరియంలో ఛావా స్పెషల్ స్క్రీనింగ్ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రత్యేక ప్రదర్శనను వీక్షించేందుకు ప్రధాన మంత్రి న నరేంద్ర మోడీతో పాటు కేంద్ర మంత్రులు, ఎంపీలు హాజరవుకానున్నారట. అలాగే విక్కీ కౌశల్, రష్మికతో సహా చిత్ర బృందం మొత్తం ఈ స్పెషల్ స్క్రీనింగ్ కు హాజరవుతుందని వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై కేంద్ర ప్రభుత్వం లేదా చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

